
ఖానాపూర్‌రూరల్ : ఎక్బాల్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు


ఉట్నూర్ : ప్రచారం చేస్తున్న నాయకులు

# కేసీఆర్‌తోనే గిరిజన గ్రామాలాభివృద్ధి

- బీఆర్ఎస్ నాయకుల ప్రచారం
- గ్రామగ్రామాన సుడిగాలి పర్యటన
- కారు గుర్తుకు ఓటు వేయాలని విన్నపం


దస్తురాబాద్ : ర్యాలీగా బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు

పెంబి, నవంబర్ 2 : గిరిజన గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు సల్లా నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురు వారం తాటిగూడ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగారెడ్డి, సర్పంచ్ తానాజీ, మహేందర్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ భూక్యా టీకాజీ, నాయకులు భూక్యా గోవింద్, గాండ్ల శంకర్, రాజేందర్, సబ్బీర్ ఖాన్, ఇస్మాయిల్, పరుశరాం పాల్గొన్నారు.

**ఖానాపూర్ మండలంలో..**

ఖానాపూర్ రూరల్, నవంబర్ 2 : (ఆర్) బావపూర్, మస్కాపూర్, (కే) బావపూర్, తర్లపాడు గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో గిరిజనులకు సంక్షేమ పథకాలపై వారికి అవగాహన కల్పించారు. కారుగుర్తుకు ఓటువేసి అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని సూచించారు. మండల అధ్యక్షుడు రాజగంగన్న, సర్పంచులు ఏరెకరి మల్లేశ్, గూగ్లావత్ లక్ష్మణ్, నాయకులు ఆకుల వెంకగౌడ్, పుప్పాల గజేందర్, దాసరి గొండ మల్లయ్య, మాజీ ఎంపీటీసీ బీర్ల రాజన్న, గౌరికారీ రాజు, నర్సగౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

**దస్తురాబాద్‌లో..**

దస్తురాబాద్, నవంబర్ 2 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రారంభించారు. సంక్షేమానికి చిరునామా బీఆర్ఎస్ ప్రభుత్వమని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**ఉట్నూర్**

ఉట్నూర్, నవంబర్ 2 : మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కందుకూరి రమేశ్ ఆధ్వర్యంలో గడప గడపకు బీఆర్ఎస్ పేరుతో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయవాడ కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ పథకాలపై అవగాహన కల్పించారు. పలువురు బీఆర్ఎస్ నాయకులు అన్సారి, హనుమంత్, రెడ్డిలు ఉన్నారు.

**ఉట్నూర్ మండలంలో..**

ఉట్నూర్ రూరల్, నవంబర్ 2 : మండలంలోని లక్కారం గ్రామంలో నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కరపత్రాలు పంచారు. ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సాలేవాడ(కే) గ్రామ పరిధిలోని కొప్పర్‌ఘూడ్ మాజీ మండలాధ్యక్షుడు సింగారే భారత్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయాలని గ్రామస్తులకు సూచించారు.

అదేవిధంగా హస్నాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. దంతన్‌పెల్లి గ్రామంలో సీనియర్ నాయకుడు దాసండ్ల ప్రభాకర్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు రషీద్, లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, సర్పంచ్ భూమన్న, ఉప సర్పంచ్ కోల సత్తన్న, భూమన్న, సిడాం సోనేరావు, బలవంత్, ముంజం అనుదీప్, గంగేశ్వర్, పోసక్క, బబిత, దూట మహేందర్, సాజిత్ సిద్దికి, గంగరాజు, సల్గర్ రవీందర్, కాటం రమేశ్, కేంద్రే రమేశ్, బలిరాం, ప్రదీప్, ఉత్తమ్, నందకుమార్, జాదవ్ వసంత్, న్యాను, అజయ్, నవీన్, రజాక్, యేసు, దావీద్, సురేశ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

**కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం..**

ఉట్నూర్, నవంబర్ 2 : సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు పేర్కొన్నారు. గురువారం ఉట్నూర్ పట్టణంలోని బోయవాడ, పలు వీధుల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కందుకూరి రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్వీ ధరణీ రాజేశ్, ముజీబ్, హనుమంత్, తదితరులు పాల్గొన్నారు.


పెంబి : తాటిగూడలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ఉట్నూర్‌రూరల్ : లక్కారంలో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ఉట్నూర్‌రూరల్ : హస్నాపూర్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు


బీజేపీకి రాజీనామా చేసిన కమ్మల స్వామి

# బీజేపీకి 50 మంది రాజీనామా

కడెం, నవంబర్ 2 : మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మల స్వామి బీజేపీ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన 50 మంది కార్యకర్తలతో కలిసి పార్టీకి రాజీనామా చేసిన అనంతరం మాట్లాడారు. అనేక సంవత్సరాల నుంచి పార్టీ కోసం ఎంత కష్టపడ్డ గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు లేకపోవడంతో పార్టీలో కొనసాగడం సరికాదని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. తన భవిష్యత్ కార్యాచరణ కార్యకర్తలతో చర్చించి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటానని పేర్కొన్నారు. రాజీనామా చేసిన వారిలో బొంగు చిన్నవెంకన్న, పంజాల రాజు, రమేశ్, కడారి విజయ్, కమ్మల శివ ఉన్నారు.

# ఘనంగా భీమన్న దేవుని గంగనీళ్ల జాతర


గంగనీళ్లను తీసుకొస్తున్న భక్తులు

ఖానాపూర్, నవంబర్ 2 : ఖానాపూర్ పట్టణంలో గురువారం భీమన్న దేవుని గంగనీళ్ల జాతర మహోత్సవం ముదిరాజ్ సంఘం నాయ కులు ఘనంగా నిర్వహించారు. శ్రీరాంగనర్‌లోని ఆలయం నుంచి భీమన్న గజాలు, పసుపు బండారిని భక్తులు గోదావరి నది వరకు ఊరే గింపుగా తీసుకెళ్లారు. గోదావరిలో గజాలకు పూజ లు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గజాలను, గంగనీళ్లను ఊరేగింపుగా డప్పు చప్పుళ్లతో ఆలయానికి తీసుకొచ్చి సాంప్రదాయం గా ప్రత్యేక పూజలు చేశారు. కాగా శుక్రవారం భీమన్న జాతర ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# అందుబాటులో శనగ విత్తనాలు

ముథోల్, నవంబర్ 2 : ముథోల్‌లోని వ్యవసాయ పరిశోధన స్థానంలో నంద్యాల శనగ -47 అనే రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. పై రకం శనగ విత్తనాలు యంత్రాల కోతకు అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు. పంటకాలం 95 రోజులు ఉంటుందన్నారు. అదే విధంగా ఎండు తెగులను కొంత వరకు తట్టుకొని ఎత్తుగా పెరుగుతుందని వివరించారు. నంద్యాల రకం శనగ విత్తనాలు ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. 25 కేజీల సంచి ధర రూ. 2500 ఉంటుందని పేర్కొన్నారు. రైతులు పరిశోధన స్థానానికి నేరుగా వచ్చి విత్తనాలు తీసుకెళ్లవచ్చని తెలిపారు. దూర ప్రాంత రైతులు బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తే దగ్గర్లో ఉన్న ట్రాన్స్‌పోర్టుకు విత్తనాలను పంపిస్తామన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు పరిశోధన స్థానం శాస్త్రవేత్త విజయ్ కుమార్ 733 7399462లో సంప్రదించాలని తెలిపారు.

# బుట్టాపూర్‌లో వైద్య శిబిరం

దస్తురాబాద్, నవంబర్ 2 : బుట్టాపూర్ గ్రామంలో గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అసంక్రమణ(నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) వ్యాధుల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ హెచ్ఈవో వేణు గోపాల్ మాట్లాడుతూ 30 మంది బాధితులను వైద్య చికిత్సలు అందించినట్లు తెలిపారు. ఎంఎల్ హెచ్‌పీ పల్లవి, ఏఎన్ఎం జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఆశ కార్యకర్తలు మంజుల, లక్ష్మి, జంగుబాయి పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న హెచ్ఈవో వేణు గోపాల్